# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు



**మెదక్ ప్రతినిది:నవంబర్ 28(సిరి న్యూస్) :** మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని పోచమ్మల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రామాయంపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే విగ్రహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మెట్టు గంగారం, పోచమ్మల అశ్విని, పాతూరి రాజులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే ఆనాటి కాలంలోనే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మహిళల విద్యాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. అలాగే నేటితరం యువకులు పూలే సంస్కరణలను ఆదర్శంగా తీసుకొని విద్యాపరంగా, ఉద్యోగ పరంగా, రాజకీయపరంగా అభివృద్ధి సాధించాలని సూచించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ 2019 సంవత్సరానికి మునుపు మహాత్మ జ్యోతిబాపూలే గురించి తెలియదు కానీ పోచమ్మల అశ్విని శ్రీనివాసులు మహాత్మ పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న క్రమంలో అసలు మహాత్మ పూలే దంపతులు ఎవరు ఇన్ని కష్టాలను ఓర్చుకొని ఎందుకు ఏర్పాటు చేస్తున్నారు అని తెలుసుకునే క్రమంలోనే మహాత్మా జ్యోతిబాపూలే గురించి సావిత్రిబాయి పూలే గురించి వారు చేసినటువంటి త్యాగాల గురించి అనేక విషయాలు తెలిశాయని అన్నారు .ఈ ప్రాంత వాసులకు మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల గురించి తెలియజేయాలన్న అశ్విని శ్రీనివాస్ ల కోరిక నెరవేరిందని అన్నారు. బీసీ సంఘాల నాయకులు ఎస్సీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని అభ్యర్థులు పాటించాలి

▪ ఎంపీడీవో చిన్నారెడ్డి



**చేగుంట నవంబర్ (సిరిన్యూస్):**(ఎన్నికల నియమావళిని సర్పంచ్ వార్డ్ మెంబర్లు అభ్యర్థులు, తప్పకుండా పాటించాలని చేగుంట ఎంపీడీఓ చిన్నారెడ్డి తెలిపారు. శుక్రవారం చేగుంట మండల పరిషత్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధికారులతో కలసి ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నియమాల్ని ప్రతి ఒక్క అభ్యర్థి తుచ తప్పకుండా పాటించాలని, పోటీ చేసే అభ్యర్థులు కొత్తగా బ్యాంకు పాస్ బుక్ సమర్పించాలి. అభ్యర్థి నామినేషన్ వేసే సమయంలో పోటీ చేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరు మాత్రమే నామినేషన్ వేయడానికి రావలని తెలిపారు. అభ్యర్థి ఆయా గ్రామపంచాయతీ నుండి నో డ్యూస్ ధ్రువీకరణ పత్రం .జనరల్ కులం మినహా, మిగతా కులాలలో పోటీ చేసే అభ్యర్థులు వారితమ కుల ధ్రువీకరణ పత్రాలు కూడా సమర్పించాలని, నామినేషన్ వేయడానికి మండల పరిషత్, తాసిల్దార్ కార్యాలయంలో ఏడు కౌంటర్ లను ఏర్పాటు చేసాం అని తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున మిగతావారు అంతా 100 మీటర్ల దూరంలోనే ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో చిన్నారెడ్డి,తహసిల్దార్ శివప్రసాద్,ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి,ఎంపీ ఓ ప్రశాంత్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల వేళ మొరాయించిన మీసేవ పోర్టల్

• కుల ధ్రువీకరణ పత్రాల కోసం అభ్యర్థులకు తప్పని పాట్లు

**చేగుంట,నవంబర్ 28,సిరి న్యూస్) :** మీసేవ పోర్టల్ మొరాయించడంతో ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలై, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే రిజర్వుడ్ అభ్యర్థులు (ఎస్సీ, ఎస్టీ, బీసీ) నామినేషన్ పత్రాలతో కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. అయితే కుల ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేయడానికి శుక్రవారం ఆయా ప్రాంతాల్లోని మీ సేవ కేంద్రాలకు వెళ్తే.. సర్వర్ మొరాయిస్తుందని నిర్వాహకులు తెలుపడంతో ఆందోళనకు గురయ్యారు. గంటల తరబడి వేచి ఉన్నా దరఖాస్తు చేయలేకపోయారు. ఒక దరఖాస్తుకు గంటలు సమయం తీసుకుంటుండంతో ఎప్పుడు సర్టిఫికెట్ తీసుకుని,ఎప్పుడు నామినేషన్ వేయాలని నేటి(శనివారం)తో గడువు ముగుస్తుండంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.అధికారులు స్పందించి మీసేవ పోర్టల్లో సర్వర్ మొరాయించకుండ చర్యలు తీసుకోవాలని కోరారు.

# బీఆర్ఎస్‌లోకి చంద్రశేఖర్ రెడ్డి



**.కొల్చారం నవంబర్ 28 (సిరి న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి చంద్రశేఖర్ రెడ్డి భారతీయ రాష్ట్ర సమితిలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు మండల వ్యాప్తంగా జరగనున్న స్థానిక ఎన్నికలలో గులాబీ పార్టీ విజయానికి కృషి చేశానని ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి అన్నారు మండల అధ్యక్షులు గౌరీ శంకర్ యువత అధ్యక్షులు సంతోష్ రావు యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్ ముఖ్య నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు

# పన్ను బకాయిలను చెల్లించాలి

• గ్రామాభివృద్ధి కి సహకరించాలి
• ఇన్‌చార్జి ఈఓ అంజి రెడ్డి



**నార్సింగి, నవంబర్ 28 (సిరి న్యూస్) :** ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని నార్సింగి ఇన్చార్జి ఈఓ అంజి రెడ్డి అన్నారు. నార్సింగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇంచార్జి ఈఓ మాట్లాడుతూ బకాయిలు ఉన్న వారు ఇంటి పన్నులను వెంటనే చెల్లించాలని, గ్రామాభివృద్ధి కోసం ఆ నిధులు ఉపయోగపడతాయని అన్నారు. పంచాయతీ పరిధిలోని వాణిజ్య సముదాయాల లైసెన్స్ రెన్యువల్ చేసుకోని వారు పంచాయతీ కార్యాలయంలో నిర్దేశిత రుసుము చెల్లించి తమ వ్యాపార లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. జరగబోయే స్థానిక ఎన్నికలలో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు పంచాయతీకి ఏమైనా బకాయి ఉంటే వెంటనే చెల్లించి నో డ్యూ సర్టిఫికెట్ పొందాలని, ఎన్నికల కోసం ఏదేని బ్యాంకు లో గానీ, పోస్ట్ ఆఫీస్ లో గానీ కొత్తగా ఖాతా ను తెరుచుకోవాలని, సంబంధిత బ్యాంక్ ఖాతా జిరాక్స్ ప్రతులు నామినేషన్ పత్రాలతో సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. తాము గ్రామ అభివృధి కి కట్టుబడి ఉన్నామని, ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఇంచార్జి ఈఓ అంజి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కాలభైరవ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

• కాలభైరవ స్వామి వారిని దర్శించుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి



**మెదక్ నవంబర్ 29 (సిరిన్యూస్) :** మెదక్ మండల పరిధిలోని ఖాజీపల్లి గ్రామంలో శ్రీకాలభైరవ స్వామి 15వ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా కాలభైరవ స్వామి వారిని శుక్రవారం మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలభైరవ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు అందరు సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లపల్లి. రాజశేఖర్ పద్మ దేవేందర్ రెడిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్తపల్లి.కిష్టయ్య,మాజీ సర్పంచ్ స్వప్న సిద్దు,బిఆర్ఎస్ నాయకులు మాధవరావు వెంకట్రావు కిషన్ రాజా గౌడ్ బాలయ్య రాజు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి



**కుల్చారం నవంబర్ 28, సిరి న్యూస్)** గ్రామ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ విజయ దంక మోగించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ అన్నారు శుక్రవారం నాడు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు అన్ని గ్రామాలలో లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ పథకాలు లబ్ధి చేకూరిందని ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని దీనితోపాటు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సొంత నిధులతో పోషిత ఆహారం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ప్రతి గ్రామాన వార్డు సభ్యులు సర్పంచ్ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు మెదక్ జిల్లాలోని కొల్చారం మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు గడపగడపకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..